# తరతరాలకు వరాలు - జానపద కళారూపాలు

డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి



తెలుగువారి జానపద కళారూపాలు లెక్కలేనన్ని ఉన్నాయి. ఎన్ని ఉన్నాయో చెప్పటం చాలా కష్టం. జానపదం అంటే పల్లెటూరు. జానపదాలలో నివసించేవారు జానపదులు. జానపదులు వెన్నెల్లో పండగల్లో, జాతర్లు, తిరునాళ్ళలో రాగ తాళలయానుగుణంగా ప్రదర్శించే కళారూపాలే జానపదకళారూపాలనేవిషయం అందరికి తెలిసిందే! ఈకళారూపాలు మరుగున పడిపోతున్నాయి. ఈనాటికి మారుమూల గ్రామాల్లో కొంతమంది కళాకారులు కాపాడుకుంటున్నారు. కొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. అటువంటికళారూపాల గురించి తెలుసుకోవటం ముఖ్యంగా నేటి యువతరానికి ఎంతైనా అవసరం.

రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో ప్రత్యేకమైన కళారూపాలున్నాయి. రాయలసీమలో ఉరుముల నృత్యం, తెలంగాణాలో ఒగ్గు కథ, సర్కారుప్రాంతంలో తప్పెటగుళ్ళు. ఇవికాక ఆయాజిల్లాల్లో అనేక కళారూపాలున్నవి. ఈ కళారూపాల్ని వ్యష్టినృత్యాలు, కథానృత్యాలు, సమిష్టినృత్యాలు, వీధి భాగవతాలు,బొమ్మలాటలు, జంతువులాటలు, స్త్రీలనృత్యాలుగా వర్గీకరించవచ్చు.

**వ్యష్టినృత్యాలు :** ఒకరుమాత్రం ప్రదర్శించే నృత్యాలు అని అర్థం. జ్యోతినృత్యం, కావడినృత్యం, పులినృత్యం, నామాల సింగని నృత్యం

**కథానృత్యాలు :** జంగంకథ, పిచ్చుకకుంట్ల కథ, బుర్ర కథ, తంబూర కథ, శారదకథ, ఆసాదికథ, రుంజకథ, పంబకథ, బైండ్ల కథ, జమిడి కథ, ఒగ్గుకథ.

**సమిష్టి నృత్యాలు :** బృంద నృత్యాలు లేదా 10 నుంచి 20 మంది వరకూ పాల్గొని ప్రదర్శించేవి. కోలాటం, గొరవయ్యలు, బీరప్పడాల్లు, ఒగ్గు డోలులు, ఉరుములు, మంచెల నృత్యం, కవ్వాయికట్టెలు, కీలు గుర్రం, మరగాళ్ళ నృత్యం, చెక్కభజన, పండరిభజన నృత్యం, తాళ భజన, సప్తతాళ భజన, తప్పెటగుళ్ళు, డప్పు.

**వీధి భాగవతాలు :** బయిలాట, బయిల్నాటకం, వీధి నాటకం, వీధిభాగవతం, చిందుభాగవతం, యానాది భాగవతం, నక్కల భాగవతం, జేగంట భాగవతం, యక్షగానం, చెంచునాటకం, చిరతలరామాయణం, తూర్పుభాగవతం, గొల్ల భాగవతం.

**బొమ్మలాటలు :** తోలుబొమ్మలాట, బుట్ట, చెక్క బొమ్మలాట, తాటాకుబొమ్మలాట.

**జంతువులాటలు :** గంగిరెద్దులాట, పాము ముంగీసాట, ఎలుగుబంటి ఆట, గుఱ్ఱం నృత్యం.

**స్త్రీల నృత్యాలు :** గొబ్బినృత్యం, జక్కికి నృత్యం, బతుకమ్మ నృత్యం, స్త్రీల కోలాటం, జడకోలాటం.

ఈ వర్గీకరణ స్వయంగా రూపొందించింది. పరిశోధకులు ఇంకా క్రొత్తమార్గంలో వర్గీకరించవచ్చు. గిరిజన నృత్యాలున్నాయి. అంతేకాక గిరిజన నృత్యాలద్వారా జానపద నృత్యాలు, జానపద నృత్యాల ద్వారా శాస్త్రీయనృత్యాలు పుట్టాయి.

పైన తెల్పిన జానపద కళారూపాల్లో అన్నింటిలోనూ ప్రదర్శనా పద్ధతి ప్రత్యేకంగా ఉంటుంది. రాగతాళలయానుగుణంగా ప్రదర్శిస్తారు. ప్రతినెలా ఒక్కో జానపద కళారూపం ప్రదర్శన పద్ధతి వాటిలోనిరకాల్ని, వాద్యవిశేషాలను గూర్చి పరిచయం చేయటం జరుగుతుంది. పాఠకలోకం ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

ఈతరం వారు ముందు తరాల వారికి అందించే వరాలు జానపద కళారూపాలు.

---

**పోటీలో పాల్గొనండి బహుమతులు పొందండి.**

## గజిబిజి పదాలు - సరైన సందేశం

ఈ క్రింద ఇచ్చిన పదాలను ఉపయోగిస్తూ ఒక అర్థవంతమైన పేరారాయండి. మొత్తం అన్ని పదాలు ఉపయోగించాలి. ఉత్తమంగా రాసినవారు ఒకరికన్నా ఎక్కువ వుంటే డ్రాద్వారా ఒకరిని ఎంపిక చేసి రూ.25/-ల నగదు బహుమతిని అందజేస్తాము.

**సాంస్కృతికరంగ - తదుపరి - శీర్షికలు - చేయూత - కృషిగా - మనవంతు - తెలిసిన - పత్రిక నిర్వాహణ - ఎంతో కష్టం - ఇందుకు - ముందుగా - పురోభివృద్ధికి - విశిష్టకృషి - అందునా - పత్రిక - ఈ నేపధ్యంలో - ఇద్దాం - పంపుదాం - నివ్వాల్సిన - ఉంది - భావతరంగిణికి - ఇంకా - ఏప - పెడితే - గురించి - చెబుదాం- పత్రిక - మనకు - వారందరికీ - ఎంతైనా - సూచనలు.**

సమాధానం తెల్లకాగితం మీద లేదా సరిపోతే పోస్టుకార్డు మీద రాసి మే 24వ తేది లోపుగా మా కార్యాలయానికి పంపవలెను.

సమాధానాలు పంపవలసిన చిరునామా :

**'గజిబిజి పదాలు - సరైన సందేశం'**

C/o భావతరంగిణి,

25-585, జగన్నాధపురం, మచిలీపట్నం.